# విశాల భారతి

తెలుగు దిన పత్రిక

epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్ 06.06.2025 | 24 క్యారెట్లు 94,215.00 | కిలో వెండి 1,07,685.00 | 32 °C | సంపుటి:3 | సంచిక:217

www.vishalabharati.com


# ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు

- కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ
- ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీ
- ఉద్యోగులకు ఒక డీఏ, ప్రతి నెల రూ.700కోట్లతో ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి
- జిల్లాల్లో ప్రభుత్వ భూములను టీజీఐఐసీకి బదిలీ
- విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం
- రూ.23వేల కోట్ల రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం
- రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశం



*తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రిమండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వర్షా కాలం నేపథ్యంలో జూన్, జూలైలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ సాధ్యాసాధ్యాలపై చర్చించారు. అలాగే 300 పేజీల ఎన్డీఎస్ఏ రిపోర్ట్, 150 పేజీల విజిలెన్స్ రిపోర్ట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇచ్చారు. రిపోర్ట్‌పై మంత్రుల అభిప్రాయాలను సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకున్నారు.*

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి వివిధ జిల్లాల్లో ప్రభుత్వ భూములను టీజీఐఐసీకి (TGIIC) బదిలీ చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. స్పెషల్ ఎక్సైజ్ సెస్ అమలు చేయాలని మంత్రి మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాశాఖలో మరో డైరెక్టర్ నియామకం చేపట్టాలని కేబినెట్ నిర్ణయించింది. విద్యుత్ శాఖలో 300 పోస్టుల క్రియేషన్‌కి ఆమోదించింది. ఉద్యోగుల డిమాండ్లపై సుదీర్ఘంగా తెలంగాణ కేబినెట్ చర్చించింది. అధికారుల కమిటీ నివేదికపై ఈ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ

..మిగతా 2 లో



# హైదరాబాద్‌లో రఫేల్ ప్రధాన భాగాల తయారీ

- టాటా, డసో మధ్య కుదిరిన ఒప్పందం
- ఫ్రాన్స్ కాకుండా రఫేల్ విడిభాగాలు బయట తయారవ్వడం మొదటిసారి
- ఏరోస్పేస్ రంగంలో భారత్ గణనీయమైన అభివృద్ధి
- హైదరాబాద్ ఏరో హబ్‌గా మారుతోంది
- 2028 నాటికి ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాల ఉత్పత్తి
- టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెట్ సీఎండీ సుకరన్ సింగ్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో మరో కీలక ముందడుగు పడింది. భారత వైమానిక దళంలో కీలకంగా వ్యవహరిస్తున్న రఫేల్ యుద్ధవిమానాల తయారీకి సంబంధించి టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్, ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్ సంస్థల మధ్య కీలక ఒప్పందం కుదిరింది. రఫేల్ యుద్ధ విమానాలకు చెందిన ప్రధాన భాగాలు హైదరాబాద్‌లో తయారు చేయాలని రెండు సంస్థలు ఒప్పందానికి వచ్చాయి. రఫేల్ ఎయిర్ క్రాఫ్ట్ విడిభాగాలు ఫ్రాన్స్‌కు వెలుపల తయారు కావడం ఇదే మొదటిసారి. ఏరోస్పేస్ రంగంలో

..మిగతా 2 లో

# ప్లాస్టిక్ వాడకం తగ్గించండి మొక్కలు పెంచండి

- పర్యావరణ పరిరక్షణకు పాటు పడండి
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన కేంద్ర మంత్రులు, ఎంపీ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

కర్బన ఉద్గారాలు మొదలు, ప్లాస్టిక్ వాడకం సహా అనేక కాలుష్య కారకాలను తగ్గించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు గాను ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఆయన కోరారు. పర్యావరణ పరిరక్షణను ప్రజలు తమ జీవితంలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కిషన్ రెడ్డి ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో గురువారం మొక్కలు నాటారు. ఖమ్మం జిల్లాలోని

..మిగతా 4 లో



## ఈవీఎంలు నమ్మదగినవి కావు

- బ్యాలెట్ పేపర్ ఓటింగ్ ప్రవేశపెట్టాలి
- ఈవీఎంలను తారుమారు చేశారు
- ప్రస్తుత ప్రభుత్వం ఈ మార్పును అనుమతించదు.
- ఎందుకంటే వారు ఈ వ్యవస్థ నుంచి ప్రయోజనం పొందుతారు
- బీఎస్పీఅధినేత్రి మాయావతి

..మిగతా 2 లో

# తొక్కిసలాట మృతులకు ఆర్థిక సాయం

## కీలక ప్రకటన చేసిన ఆర్‌సీబీ

- ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు
- ఈ దుర్ఘటనలో మృతి చెందిన 11 మంది కుటుంబాలకు అందజేత
- ఆర్‌సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేస్తాం
- ఆర్‌సీబీ యాజమాన్యం ప్రకటనలో తెలిపింది
- క్షతగాత్రులకు ఉచితంగా వైద్యం
- కర్నాటక సీఎం సిద్ధరామయ్య




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటన నేపథ్యంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (RCB) యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. మృతి చెందిన బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు

..మిగతా 2 లో

# శాంతి చర్చల దూత సుధాకర్ ఎన్‌కౌంటర్..

- ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్‌లో ఘటన
- ఆపరేషన్ 'బ్లాక్ ఫారెస్ట్'
- మావోయిస్టు పార్టీ అగ్రనేతలే లక్ష్యంగా దాడులు
- సుధాకర్‌ది ఏపీలోని ఏలూరు జిల్లా
- ఆయనపై కోటి రూపాయల రివార్డు
- ఒక ఏకే-47, ఆటోమేటిక్ ఆయుధాలు స్వాధీనం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

మావోయిస్టులకు మరో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు ఎన్‌కౌంటర్ తర్వాత ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మరో అగ్రనేత లక్ష్మీనర్సింహాచలం అలియాస్ గౌతమ్ అలియాస్ సుధాకర్ అలియాస్ బండి ప్రకాశ్ నేలకొరిగారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్ (డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్ (ఎస్‌టీఎఫ్) భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి. ఈ క్రమంలో మావోయిస్టులు తారసపడి జవాన్లపైకి

..మిగతా 2 లో

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తీవ్ర అనారోగ్యం

- గుండె సంబంధిత సమస్యతో ఏఐజీ ఆస్పత్రిలో అడ్మిట్
- వెంటనే ఐసీయూకు తరలించి చికిత్స
- జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్
- ఆస్పత్రిలో పరామర్శించిన హరీశ్ రావు
- అమెరికా నుంచి వాకబు చేసిన కేటిఆర్ ఇతర బీఆర్ఎస్ నేతలు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ (62) తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రి పాలయ్యారు. గుండె సంబంధిత సమస్యతో మధ్యాహ్నం మాగంటి గోపీనాథ్ గచ్చిబౌలి ఏఐజీ ఆస్పత్రికి వచ్చారు. ఆయనను వెంటనే ఐసీయూకు తరలించి

..మిగతా 2 లో



## ఇంటర్‌క్యాస్ట్ ప్రేమ..

# పోలీసుల కళ్లెదుటే ఆ జంటపై యువతి బంధువులు దాడి

- ఆశ్రయం ఇచ్చిన వారిపై కూడా దాడి
- నర్సంపేట నల్లబెల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట ఈఘటన



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంటపై పోలీస్‌స్టేషన్‌లోనే యువతి బంధువులు దాడి చేశారు. ప్రేమించుకున్న జంటపై విచక్షణా రహితంగా దాడి చేశారు. ప్రేమ జంటకు ఆశ్రయం ఇచ్చిన వారిపై కూడా దాడికి దిగారు. జిల్లాలోని నర్సంపేట నియోజకవర్గ పరిధిలోని నల్లబెల్లి పోలీస్‌స్టేషన్ ఎదుట ఈ ఘటన జరిగింది. వారిని చెదరగొట్టారు పోలీసులు. సాయంపేట మండల

..మిగతా 4లో

# సర్కార్‌కు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

- తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు
- రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణం
- పోలీసుల టార్చర్ కారణం అంటూ ఆరోపణలు
- సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం
- రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ ప్రభుత్వానికి జాతీయ మానవ హక్కుల సంఘం నోటీసులు జారీ చేసింది. ఇటీవల రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో యువకుడి మరణంపై

..మిగతా 2 లో

National Human Rights Commission

GOVERNMENT OF TELANGANA

# ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ తీవ్ర అనారోగ్యం

తరువాయి భాగం: చికిత్స ప్రారంభించారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నేతలు హరీశ్ రావు, ఇతర నాయకులు గచ్చిబౌలి ఏఐజీ ఆసుపత్రికి చేరుకున్నారు. మాగంటి గోపీనాథ్ ప్రస్తుతం ఐసీయూలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ప్రస్తుతం చికిత్స కొనసాగుతోందని, ఆయన క్షేమంగా రావాలని హరీశ్ రావు ఆకాంక్షించారు. మాగంటి గోపీనాథ్ ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ సభ్యునిగా ఉన్నారు. 2014 ఎన్నికల్లో ఆయన టీడీపీ తరపున, 2018, 2023లో బీఆర్ఎస్ తరపున గెలుపొందారు. మాగంటి గోపీనాథ్ క్రమంగా కోరుకుంటున్నారని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తెలిపారు. ఎవరూ మానసిక ఆందోళన గురికావద్దని, మీడియా తప్పడు సమాజాన్ని అందించవద్దని కోరారు. ఇప్పటివరకు ఆయనకు ఎలాంటి ఇబ్బంది లేదని, వైద్యానికి స్పందిస్తున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన కొన్ని పరిస్థితుల వల్ల మాగంటి గోపీనాథ్ కొంత ఒత్తిడి కి గురయ్యారనని, సర్దార్ ఆత్మహత్య చేసుకున్నప్పటి నుంచి ఆయన ఒత్తిడికి గురయ్యారని అన్నారు. ఆయన పూర్తి ఆరోగ్యంగా బయటకు రావాలని కోరుకుంటున్నామని, అందరూ పూజలు చేయాలని కోరారు. 48 గంటలు వైద్యుల పర్యవేక్షణలో మాగంటి ఉంటారని తెలిపారు

# ఈనెల చివరిలో స్థానిక సంస్థల ఎన్నికలు

తరువాయి భాగం

ఉద్యోగుల డీఏ, ఆరోగ్య భద్రతతో సహా.. పెండింగ్ బిల్లుల అంశాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఉద్యోగులకు ఒక డీఏ, ప్రతి నెల రూ.700కోట్లతో ఉద్యోగుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిర్ణయం తీసుకుంది. రూ.23వేల కోట్ల రోడ్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదించింది.

**కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి ఆమోదం**

జహీరాబాద్ ఇండస్ట్రియల్ అథారిటీ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. మహిళా సంఘాలకు బీమా నిధుల విడుదలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ములుగులో పామాయిల్ ఫ్యాక్టరీకి 12 ఎకరాల భూమిని కేటాయిస్తూ కేబినెట్ ఆమోదించింది. కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. దివంగత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి యూనివర్సిటీ కార్యకలాపాలు ప్రారంభించనున్నారు. దేశంలోనే తొలి ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ కేరాఫ్‌గా కొత్తగూడెం నిలిచింది. ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీతో తెలంగాణ ఖ్యాతి పెరుగనుంది. ఈ సందర్భగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృతజ్ఞతలు తెలిపారు.

**రేపు యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన**

యాదాద్రి భువనగిరి జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి నేడు శుక్రవారం పర్యటించనున్నారు. పలు అభివృద్ధి పనులకి శంకుస్థాపన చేయనున్నారు. గంధమల రిజర్వాయర్‌కి , ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి, యాదగిరిగుట్ట వేద పాఠశాలకి శంకుస్థాపన చేస్తారు. యాదగిరిగుట్ట మెడికల్ కాలేజీకి ఫౌండేషన్ స్టోన్ వేయనున్నారు. తుర్కపల్లి పబ్లిక్ మీటింగ్‌లో సంక్షేమ పథకాల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నారు. అనంతరం భారీ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రసగించనున్నారు. ఉద్యోగులకు రెండు డీఏలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఒక డీఏ వెంటనే ఇస్తామని మాటిచ్చారు. మరో డీఏ ఆరు నెలల తర్వాత ఇవ్వాలని కేబినెట్‌లో తీర్మానం చేశామని చెప్పారు. హెల్త్ కార్డ్‌ల కోసం సీఎస్ చైర్మన్‌గా ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని వివరించారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులు ప్రతినెల రూ. 700 కోట్లు చెల్లించాలని నిర్ణయించామని వెల్లడించారు. ఉద్యోగుల 12.5 నియమాకానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. రిటైర్డ్ ఉద్యోగులను తిరిగి సర్వీస్‌లోకి తీసుకోవద్దని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. డీపీసీ రెగ్యులర్‌గా జరిపి ప్రమోషన్స్ ఇచ్చేలా నిర్ణయం తీసుకున్నామని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు చేసిన ఉద్యోగుల బదిలీలు రద్దు చేసి పాత స్థానాల్లోకి తీసుకువస్తామని ప్రకటించారు. అంగన్‌వాడీల రిటైర్‌మెంట్ బెనిఫిట్ రూ.2లక్షలకు పెంచామని తెలిపారు. 317 జీవో బాధితుల సమస్య పరిష్కరిస్తామని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**కేబినెట్‌కు మంత్రి సీతక్క ధన్యవాదాలు**

ములుగు జిల్లా ఇంచర్లలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం 12 ఎకరాలు కేటాయిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడంపై పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా పరిసర ప్రాంతాల్లో ఆయిల్ ఫామ్ సాగుతో పాటు ఉపాధి, ఉద్యోగావకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. వెనకబడ్డ జిల్లా ములుగు పారిశ్రామికీకరణకు కేబినెట్ నిర్ణయంతో ముందడుగు పడిందని వెల్లడించారు. ములుగు జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకి, కేబినెట్ సహచరులందరికీ ములుగు జిల్లా ప్రజల పక్షాన మంత్రి సీతక్క ధన్యవాదాలు తెలిపారు.

# ఈవీఎంలు నమ్మదగినవి కావు

- బ్యాలెట్ పేపర్ ఓటింగ్ ప్రవేశపెట్టాలి
- ఈవీఎంలను తారుమారు చేశారు
- ప్రస్తుత ప్రభుత్వం ఈ మార్పును అనుమతించదు. - ఎందుకంటే వారు ఈ వ్యవస్థ నుంచి ప్రయోజనం పొందుతారు
- బీఎస్పీఅధినేత్రి మాయావతి

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) అధినేత్రి మాయావతి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తరప్రదేశ్‌లో బీఎస్పీ అభ్యర్థుల గెలుపును అడ్డుకునేందుకు ఈవీఎంలను తారుమారు చేశారని ఆరోపించారు. అలాగే బ్యాలెట్ పేపర్ ఓటింగ్‌ను తిరిగి ప్రవేశపెట్టాలని మరోసారి డిమాండ్ చేశారు. లక్నోలో మీడియా సమావేశంలో మాయావతి మాట్లాడారు. 'ఈవీఎంలు నమ్మదగినవి కావు. బ్యాలెట్ పేపర్ల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే బీఎస్పీ గెలుస్తుంది. ప్రస్తుత ప్రభుత్వం ఈ మార్పును అనుమతించదు. ఎందుకంటే వారు ఈ వ్యవస్థ నుంచి ప్రయోజనం పొందుతారు' అని విమర్శించారు. కాగా, దళితులు, అణగారిన వర్గాలలో బీఎస్పీకి బలమైన మద్దతు ఉందని మాయావతి తెలిపారు. అయితే తమ పార్టీని బలహీన పరిచేందుకు అధికార, ప్రతిపక్ష పార్టీలు క్రమపద్ధతిలో పనిచేస్తున్నాయని, కుట్రలకు పాల్పడుతున్నాయని ఆమె ఆరోపించారు. కొత్త పార్టీల ఏర్పాటుతో ఈ వర్గం ప్రజలను విభజించి వారిని తప్పుదారి పట్టించడమే వారి ఏకైక లక్ష్యమని విమర్శించారు. మరోవైపు పహల్గామ్ ఉగ్రదాడిపై మాయావతి స్పందించారు. దేశ సరిహద్దులు సురక్షితంగా లేవని ఆరోపించారు. అందుకే ఇలాంటి ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయని తెలిపారు. మూలకారణాన్ని పరిష్కరించడానికి బదులుగా, రాజకీయ పార్టీలు ఇప్పుడు పహల్గామ్ సంఘటనను తమ ప్రయోజనం కోసం రాజకీయం చేస్తున్నాయని ఆమె మండిపడ్డారు.

# హైదరాబాద్‌లో రఫేల్ ప్రధాన భాగాల తయారీ

తరువాయి భాగం

భారత్ గణనీయమైన అభివృద్ధి సాధిస్తోందని చెప్పడానికి తాజా ఒప్పందాన్ని ఓ ఉదాహరణగా చెప్పవచ్చు. హైదరాబాద్‌లోని టీఏఎస్ రఫేల్ ప్రధాన భాగాలను తయారు చేయనుంది. యుద్ధ విమానాల తయారీలో మరింత వేగం పెంచేందుకు ఈ ఒప్పందం దోహదపడనుంది. 2028 ఆర్థిక సంవత్సరం నాటికి ఎయిర్‌క్రాఫ్ట్ విడిభాగాలను ఉత్పత్తి చేసే లక్ష్యంతో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థ ఏర్పాట్లు చేయనుంది. నెలకు 2 ఫ్యూజ్‌లేజ్‌లు ఉమ్మడి సంస్థ అందించనుంది. భారత్‌లో తమ ఉత్పత్తిని బలోపేతం చేయడంలో ఇది నిర్ణయాత్మక అడుగని డసో ఏవియేషన్ ఛైర్మన్ అండ్ సీఈవో ఎరిక్ ట్రాపియర్ తెలిపారు. భారత రక్షణ రంగంలో తమ సేవలను విస్తరిస్తున్నందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయం రఫేల్ విస్తరణకు మరింత దోహదం చేస్తుందని, అంతేకాకుండా నాణ్యమైన సేవలు అందిస్తూ సైనిక అవసరాలను తీర్చేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. భారత రక్షణ రంగ చరిత్రలో ఈ ఒప్పందం ఓ మైలురాయిగా నిలుస్తుందని టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెట్ సీఎండీ సుకరన్ సింగ్ తెలిపారు. డసో ఏవియేషన్ సంస్థతో చేసుకున్న ఈ ఒప్పందం టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సామర్థ్యాలను గుర్తు చేస్తుందని అన్నారు. భారత దేశ వైమానిక వ్యవస్థ అభివృద్ధి, పురోగతిని ఈ ఒప్పందం ప్రతిబింబిస్తుందని అన్నారు. ఇప్పటికే టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ ఎయిర్‌బస్, బోయింగ్ కంపెనీల విడి భాగాలు తయారు చేస్తోంది. మరోవైపు యుద్ధ విమానాల తయారీ దిశగా హైదరాబాద్ పరిశ్రమలు ముందడుగు వేశాయి. తేజస్ మార్క్ 1ఏలో 5 భాగాలు ఉంటే అందులో మధ్య భాగాన్ని హైదరాబాద్ నగరంలోని వెమ్ టెక్నాలజీస్ డెవలప్ చేసింది. ప్రస్తుతం మరింత అధునాతన తేజస్ మార్క్ 1ఏ కి మధ్య భాగాన్ని సిద్ధం చేశారు.





# దేవాలయాలు శక్తినిస్తాయి, మార్గనిర్దేశం చేస్తాయి

- భక్తిశ్రద్ధలతో దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవం
- శిలాధ్వజ శిఖర సహిత దేవాలయ ప్రతిష్ట
- నా జీవితంలో ఆధ్యాత్మికతకు ఎంతో ప్రాధాన్యం
- పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి
- గ్రామ అభివృద్ధికి ఆ కుటుంబం ఎంతో సేవ ' భట్టి నందిని

విశాలభారతి, స్టేట్ బ్యూరో:

ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలానికి చెందిన బానిగండ్లపాడు గ్రామంలో గురువారం ఎంతో భక్తిశ్రద్ధలతో దేవాలయ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి సహిత శిలాధ్వజ శిఖర సహిత పరమేశ్వర, సుబ్రహ్మణ్య, గణపతి సహిత ఆదిత్యాది నవగ్రహ జంట నాగుల విగ్రహాలతో పాటు అశ్వత్థ వృక్షాల ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు.ఈ పవిత్ర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సతీమణి భట్టి నందిని , పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఈటెల రాజేందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ఈ గ్రామం నాకు వ్యక్తిగతంగా చాలా దగ్గర. మా అత్తగారు ఈ ఊరిలోనే జన్మించారు. అలాంటి గ్రామంలో జరుగుతున్న పవిత్ర కార్యక్రమానికి హాజరై దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉంది. నా జీవితంలో ఆధ్యాత్మికతకు ఎంతో ప్రాధాన్యం ఉంది. దేవాలయాలు మనకు శక్తినిస్తుంది, మార్గనిర్దేశం చేస్తుంది. ఈ దేవాలయం గ్రామానికి ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నా అని తెలియజేశారు.. భట్టి నందిని వ్యాఖ్యానిస్తూ..ఈ గ్రామం అభివృద్ధిలో శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి పాత్ర కీలకం. గ్రామ అభివృద్ధికి వారి కుటుంబం ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ఈ ఆలయ ప్రతిష్ఠలో కూడా వారి సహకారం ఎంతో ఉంది. ఇలాటి ఆధ్యాత్మిక కేంద్రముల ద్వారా సమాజం సత్సంప్రదాయాలను నిలుపుకుంటుంది. ఇక్కడి ప్రజల భక్తి చూసి హృదయం ప్రసన్నమైంది అని అన్నారు.. ఝాన్సి రాజేందర్ రెడ్డి తెలిపారు.ఇది నా సొంత గ్రామం. ఇక్కడ ఎన్నో సేవ కార్యక్రమాలు చేసాము సేవ చేయాలన్న ఆశ చాలా కాలంగా ఉంది. ఈ ఆలయ అభివృద్ధికి నా వంతు సహాయం చేయడం, నా ఊరికి సేవ అందించడం జీవితంలో ఒక గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. దైవానుగ్రహం ఉంటే ఏదైనా సాధించవచ్చు. నా ప్రయత్నం కొనసాగుతుంది అని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, గ్రామ ప్రజలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని పూజల్లో, హోమ మహోత్సవాల్లో భాగమై భక్తిశ్రద్ధలు చాటారు. చివరిగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది..





# సుధాకర్ ఎన్‌కౌంటర్..

తరువాయి భాగం

కాల్పులు జరిపారు. వెంటనే అప్రమత్తమైన జవాన్లు ఎదురుకాల్పులకు దిగడంతో ఇరు వర్గాల మధ్య భీకరపోరు కొనసాగింది. దీంతో జవాన్ల ధాటికి తాళలేక మావోయిస్టులు అక్కడి నుంచి పారిపోయారు. జవాన్లు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకుని గాలింపు చర్యలు చేపట్టారు. ఒక మావోయిస్టు మృతదేహంతోపాటు ఒక ఏకే47, ఆటోమేటిక్ ఆయుధాలు, ఇతర వస్తు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

మృతుడు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు(సీసీఎం) సుధాకర్‌గా పోలీసులు గుర్తించారు. ఇతడిపై కోటి రూపాయల రివార్డు ఉన్నట్లు పోలీస్ అధికారులు పేర్కొన్నారు. సుధాకర్‌ది ఏపీ రాష్ట్రం ఏలూరు జిల్లా చింతలపూడి మండలం ప్రగడవరం గ్రామం అని పోలీసులు తెలిపారు. ఆపరేషన్ 'బ్లాక్ ఫారెస్ట్' పేరుతో మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలే లక్ష్యంగా భద్రతా దళాలు వేట కొనసాగిస్తున్నట్టు తెలుస్తున్నది. మావోయిస్టు పార్టీ అధినాయకుడు నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి తరువాత ఆ పార్టీకి చెందిన పెద్ద క్యాడర్‌నే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టార్గెట్ చేసినట్లు సమాచారం.

# సర్కార్‌కు ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు

తరువాయి భాగం

రెండు వారాల్లో సమాధానం చెప్పాలంటూ నోటీసులు ఇచ్చింది. పోలీసుల టార్చర్ కారణంగా యువకుడు మరణించాడంటూ మీడియాలో వచ్చిన కథనాలను ఎన్‌హెచ్‌ఆర్సీ పరిగణలోకి తీసుకుంది. ఈ వ్యవహారాన్ని సుమోటోగా తీసుకున్న జాతీయ మానవ హక్కుల సంఘం.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అలాగే ఈ ఘటనకు సంబంధించి తెలంగాణ డీజీపీకి కూడా ఎన్‌హెచ్‌ఆర్సీ నోటీసులు పంపింది. దీనిపై రెండు వారాల్లోగా వివరణాత్మక నివేదిక ఇవ్వాలని కోరింది. మీడియా కథనాల్లో విషయాలు నిజమైతే, బాధితుడి మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించినట్లుగా భావించాల్సి వస్తుందని కమిషన్ పేర్కొంది. కాగా.. నగరంలోని టోలీచౌకికి చెందిన మహమ్మద్ ఇర్ఫాన్ (35) ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్నాడు. అతడికి ఇద్దరు భార్యలు. ఈ క్రమంలో అతడు మరో మహిళతో సన్నిహితంగా ఉండటంతో.. విషయం తెలుసుకున్న రెండో భార్య నిలదీసింది. ఈ విషయంపై భార్యా భర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. అలాగే మే 13న కూడా పెద్దల సమక్షంలో పంచాయతీ పెట్టగా.. అది ఎంతకీ తెగకపోవడంతో ఇరు వర్గాలు రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. ఈ క్రమంలో భర్తపై భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. భర్తను లోపలికి తీసుకెళ్లిన పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి పంపించారు. ఆ తరువాత కొద్ది సేపటికే ఇర్ఫాన్ కుప్పకూలిపడిపోయాడు. వెంటనే కుటుంబసభ్యులు ఉస్మానియాకు తరలించగా చికిత్స పొందుతూ అతడు మరణించాడు. అయితే పోలీసులు కొట్టడం వల్లే అతడు మరణించాడంటూ ఇర్ఫాన్ సోదరుడు ఆరోపించాడు. ఇర్ఫాన్‌ను తాము కొట్టలేదని పోలీసులు తెలిపారు. పోలీసుల టార్చర్ వల్లే యువకుడు మృతిచెందాడంటూ మీడియాలో కథనాలు రావడంతో ఈ ఘటనను ఎన్‌హెచ్‌ఆర్సీ సుమోటోగా తీసుకుని తెలంగాణ ప్రభుత్వానికి, డీజీపీకి నోటీసులు జారీ చేసింది.

# తొక్కిసలాట మృతులకు ఆర్థిక సాయం

తరువాయి భాగం

నష్ట పరిహారం ప్రకటించింది. ఒక్కో బాధిత కుటుంబానికి రూ.10 లక్షలు ఇవ్వనున్నట్లు ప్రకటించింది. అదేవిధంగా గాయపడిన వారి సహాయార్థం ఆర్‌సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపింది.బెంగళూరులో జరిగిన దురదృష్టకర ఘటన ఆర్‌సీబీ కుటుంబానికి తీవ్ర బాధను కలిగించింది. ఈ దుర్ఘటనలో మృతి చెందిన 11 మంది కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.10 లక్షల ఆర్థిక సాయం అందిస్తాం. అంతేకాదు, గాయపడిన అభిమానులను ఆదుకునేందుకు ఆర్‌సీబీ కేర్స్ పేరిట ఫండ్ ఏర్పాటు చేస్తాం'



అని ఆర్‌సీబీ యాజమాన్యం ఓ ప్రకటనలో తెలిపింది. కాగా, తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున నష్టపరిహారం అందచేస్తామని కర్ణాటక ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. క్షతగాత్రులకు ఉచితంగా వైద్యం అందజేయనున్నట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బుధవారం వెల్లడించారు.

vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
06.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నాయకులు



**నూతనకల్, విశాలభారతి:**

తుంగతుర్తి మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బుసాని రామకృష్ణ యాదవ్ కావ్యా ల వివాహ వేడుకకు హాజరై వధూవరులను ఆశీర్వదించిన నూతనకల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నల్లెడ తిర్మల్ రెడ్డి . నూతన దంపతులు అన్యోన్యంగా సుఖసంతోషాలతో ఉండాలని ఆశీర్వదించారు ఈ వేడుకలు మండల కాంగ్రెస్ నాయకులు తల్లసింగరం జట్టాంగి రాకేష్ యాదవ్, మహేష్ యాదవ్ ,పాక సందీప్ యాదవ్, బోరా హరీష్ యాదవ్ , ప్రణీత్ తదితదూరులు పాల్గొన్నారు



# ఆలయ నిర్మాణానికి 5లక్షలు విరాళం

- **అందించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు.**

**కూకట్ పల్లి, విశాలభారతి:**

కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ శ్రీ పోచమ్మ,శ్రీ ఎల్లమ్మ,శ్రీ బంగారు మైసమ్మ,శ్రీ ముత్యాలమ్మ, శ్రీ ఉప్పలమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవార్ల ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, ఒగ్గు డోలు గురువులు వేద మంత్రోచ్చారణలతో వడ్డేపల్లి రాజేశ్వరరావు ని ఘనంగా సన్మానించి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం కోసం వడ్డేపల్లి రాజేశ్వరరావు 5 లక్షల రూపాయలను విరాళంగా ఇచ్చి ఆలయ నిర్మాణానికి సహకరించారన్నారు. అమ్మవారు వారిని వారి కుటుంబ సభ్యులను చల్లగా చూడాలని ఆలయ అభివృద్ధిలో వారి సహకారం ఎల్లప్పుడూ కమిటీ సభ్యులకు ఉండాలని రాజేశ్వరరావు కోరారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి కావలసిన సహాయ సహకారాలను అందించడానికి తాను ఎప్పుడు ముందు ఈ సందర్భంగా కమిటీ సభ్యులకు ఆయన హామీ ఇచ్చారు. దీంతో కమిటీ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

- **తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి**
- **ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం**
- **పర్యావరణ పరిరక్షణ ర్యాలీ**

**- రేడియల్ రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమం**

**పటాన్ చెరు,విశాలభారతి**

పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ ఎం.సంగారెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని తెల్లాపూర్ పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 100 రోజుల ప్రణాళికలో భాగంగా గురువారం మున్సిపల్ కమిషనర్ ఎం.సంగారెడ్డి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ర్యాలీ, పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.

పర్యావరణాన్ని రక్షించండి..ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం అనే నినాదాలతో పెద్ద ఎత్తున మహిళా సంఘాల సభ్యులు, తెలంగాణ నైబర్ హుడ్ (Tena) అసోసియేషన్ మరియు మున్సిపల్ సిబ్బందితో మున్సిపల్ కార్యాలయం నుండి గద్దర్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి, రేడియల్ రోడ్డులో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సంగారెడ్డి మాట్లాడుతూ..ప్రపంచ పర్యావరణ దినోత్సవం, వంద రోజుల ప్రణాళికలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో కోసం పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలియజేయడం జరిగింది. పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తెల్లాపూర్ టెనా అధ్యక్షులు రమణ, ఆర్.డబ్ల్యు.ఏ సంఘాల సభ్యులు రమణ రావు, దీప్తి, వందన్, మున్సిపల్ డీఈఈ సత్యనారాయణ, ఏఈఈ సాయి మౌనిక, మున్సిపల్ ఆర్వో వెంకట రామయ్య, మేనేజర్ అఖిల్ కుమార్, ఎస్.హెచ్.జీ ఆర్పిలు, మున్సిపల్ పారిశుధ్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవార్ల ముఖద్వార ప్రారంభోత్సవం

**- పాల్గొన్నా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, విశాలభారతి:**

కూకట్పల్లి నియోజకవవర్గం హస్మత్ పేట పరిధిలో శ్రీ దుర్గామాత,పరమేశ్వర సమేత శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయం ముఖద్వారా ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వహకుడు దండగుల యాదగిరి ఆధ్వర్యంలో భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సర్వే సత్యనారాయణ,కూకట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున యాదవ్, ఏఎంసీ డైరెక్టర్లు రాజేందర్ మరియు అస్లాం, కెపిహెచ్బి ప్రెసిడెంట్ ప్రవీణ్ , రవీందర్ రెడ్డి, కెపిహెచ్బి వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్, నాయకులు షహన్షా, కనకరాజు, సందీప్, కిరణ్ గౌడ్, దండగుల అమూల్య , విజయ లక్ష్మి ,రమాదేవి ప్రగతి , రేష్మ తదితరులు పాల్గొన్నారు.





# ముల్కనూర్ లో శ్రీ విశ్వేశ్వర సహిత అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

- **ముఖ్య అతిథిగా పాల్గొన్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి**

**విశాలభారతి,భీమదేవరపల్లి :**

భక్తి శ్రద్ధలతో, మహోత్సవోత్సాహంతో భీమదేవరపల్లి మండలం పరిధిలోని ముల్కనూర్ గ్రామంలో శ్రీ విశ్వేశ్వర సహిత అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణం భక్తుల సందర్శనతో కిటకిటలాడింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం పూజారుల వేద, మంత్రం ఘోషల మధ్య ప్రారంభమైంది. ప్రత్యేక హోమాలు, అభిషేకాలు, పూర్ణాహుతి వంటి పునీతమైన క్రతువులు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఆయనకు సంప్రదాయ బద్ధంగా శాలువ కప్పి, మొక్కు నివేదన అందజేశారు. ఈ సందర్భంగా అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ విధమైన ఆధ్యాత్మిక కార్యక్రమాలు గ్రామీణ స్థాయిలో మన మనోభావాలను బలోపేతం చేస్తాయి. అయ్యప్ప స్వామి కృపతో రైతుల పంటలు పండాలని, గ్రామ ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, సంపదసౌభాగ్యాలతో ఉండాలని ప్రార్థిస్తున్నాను. దేవాలయ అభివృద్ధికి నా పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇస్తున్నాను" అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళా భక్తులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణాన్ని భక్తి శ్రద్ధలతో నింపారు. ఈ మహోత్సవం గ్రామానికి ఆధ్యాత్మికంగా కొత్త శక్తిని ప్రసాదించినట్లుగా భక్తులు అభిప్రాయపడ్డారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యత

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**

**కూకట్ పల్లి,విశాలభారతి:**

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రతి ఒక్కరు తమ విధిగా మొక్కలను నాటాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని కూకట్పల్లి 121 డివిజన్‌లో మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు,నాయినేని సూర్యప్రకాశ్ రావు,అర్కనపల్లి సూర్యారావు,అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు పాల్గొని మొక్కలను నాటారు.ఈ సందర్భంగా వారు పర్యావరణ పరిరక్షణపై అందరికీ అవగాహన కల్పించారు.అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి పచ్చదనాన్ని పెంపొందించడంలో భాగస్వాములవ్వాలన్నారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు.ప్రతి కుటుంబంలో కనీసం ముగ్గురైన మొక్కలను నాటితే భవిష్యత్ తరాల కోసం స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించినవరౌతమన్నారు. కాంక్రీట్ జంగిల్ గా మారుతున్న తరుణంలో పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు, డివిజన్ నాయకులు ఈరంటి సాయి కుమార్, కట్ట శంకర్ రెడ్డి, చంద్రప్రకాశ్ రెడ్డి, వీరన్ కుమార్, ఫణీంద్ర శర్మ, సంతోష్ గుప్తా,వినయ్, మంజునాథ్, క్రాంతి కిరణ్ పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం

- **ఆగి ఉన్న టస్కర్ వాహనాన్ని ఢీ కొట్టిన డీసీఎం**
- **నిర్లక్ష్యంగా రోడ్డుపై నిలిపి ఉంచిన టస్కర్ ను వెనుక వైపు నుండి డికోట్టిన వాహనం**

**పెద్ద అంబర్పేట్, విశాలభారతి:**



ఓఆర్ఆర్ పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది, అబ్దుల్లాపూర్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్ 11 వద్ద ఆగి ఉన్న టాస్కర్ ను వెనుక భాగం నుండి ఢీ కొట్టిన డీసీఎం ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఇన్స్పెక్టర్ అశోక్ రెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం అబ్దుల్లాపూర్మెట్ మండలం రంగారెడ్డి జిల్లా ఓఆర్ఆర్ ఎగ్జిట్ నెంబర్11 నందు చాకలి యాదగిరి, పెద్ద నారాయణ వయసు 40 సంవత్సరాలు కులం రజక కోళ్ల దానను డీసీఎం నందు లోడ్ చేసుకొని వస్తున్నట్లు డీసీఎం టీఎస్ 08 యు జి 9940 నెంబర్ కలిగిన వాహనంలో లోడ్ చేసుకొని దాదాపు 5 గంటల సమయంలో ఆ వాహనం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం వైపు వెళ్తున్న సమయంలో ఈ రోడ్డు ప్రమాదం జరిగిందని, అక్కడ వాహనాన్ని నూనవత్ గణేష్ నడుపుతున్న సమయంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగిందని ఈలోగా ఓ ఆర్ ఆర్ లో ఎగ్జిట్ నెంబర్ 11 దాటిన తర్వాత సుమారు 8: 30 ని "లకు వాహన డ్రైవర్ ప్రమాదవశాత్తు టాస్కర్ వెహికల్ ను ఢీకొట్టారని పేర్కొన్నారు, ఓ ఆర్ ఆర్ పై నిర్లక్ష్యంగా ఆపి ఉంచిన వాహనాన్ని వెనుక వైపు నుండి టీఎస్ 12 యుపి 0576 నెంబర్ కలిగిన మరొక వాహనాన్ని ఓవర్ టేక్ చేస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగిందని ఇన్స్పెక్టర్ తెలిపారు, పిర్యాదురాలు చాకలి యాదయ్య భార్య చాకలి మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# నేటి నుండి తార్నాక సిగ్నల్ మూసివేత

**విశాలభారతి,ఓయూ:**

నేటి నుంచి తార్నాక సిగ్నల్ క్లోజ్ చేస్తున్నట్లు ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిడ్ స్పష్టం చేశారు. గురువారం సాయంత్రం తార్నాక చౌరస్తాను ట్రాఫిక్ పోలీసు అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. పలు ట్రాఫిక్ సమస్యల కారణంగా ప్రజల ఇబ్బందులను, వాహనదారుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని తాత్కాలికంగా సిగ్నల్ క్లోజ్ చేస్తున్నట్టు తెలిపారు. జిహెచ్ఎంసి అధికారులతో రోడ్డు వెడల్పుకు సంబంధించిన దాని గురించి మాట్లాడి తదుపరి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.





ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద అంబర్పేట్ పురపాలక కమిషనర్ రవీందర్ రెడ్డి. ఈదుల చెరువు కట్టపై మొక్కలను నాటారు. పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పురపాలక సంఘం కార్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వందరోజుల ప్రణాళికల్లో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని పెద్ద అంబర్పేట పురపాలక సంఘంలోని ఈదుల చెరువు కట్టపై ఐదు వందల మొక్కలను నాటినట్లు తెలిపారు. అలాగే చెరువులో ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్ధాలను కూడా తొలగించారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ ఈఈ సుమంత్ కుమార్, మున్సిపాలిటీ మేనేజర్ కిరణ్ తో పాటు మున్సిపాలిటీలోని కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్ద అంబర్పేట్, విశాలభారతి:



vishalabharathi Telugu Daily

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

శుక్రవారం,
06.06.2025
హైదరాబాద్
epaper:vishalabharati.com
www.vishalabharati.com



## దివ్యాంగులకు ఉచితంగా పరికరాలు- 40 శాతం ఉన్నా అర్హులే..

**- రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య**

విశాలభారతి, స్టేట్ బ్యూరో: వికలాంగులకు దివ్యాంగుల కార్పొరేషన్ ద్వారా ఉచితంగా అందించే సహాయ ఉపకరణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా దేశంలోనే మొదటిసారిగా బెంచ్ మార్క్ వైకల్యం 40 శాతం ఉన్నా వారికి ఉచితంగా పరికరాలు అందించేందుకు కీలక నిర్ణయం తీసుకుందని రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ ముత్తినేని వీరయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం దేశ చరిత్రలోనే దివ్యాంగులకు సువర్ణ అధ్యాయమని, వికలాంగుల సంక్షేమంలో చారిత్రిక ఘట్టమని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి దివ్యాంగులకు పెద్దన్నగా నిలిచారన్నారు. తాను రాష్ట్ర దివ్యాంగుల సహకార సంస్థ చైర్మన్ గా నియామకమైన అనంతరం మొదటి బోర్డ్ మీటింగ్ లో అధికారులతో కలిసి చేసిన నూతన సంస్కరణలు ఆమోదం పొందడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. సీఎం రేవంత్ రెడ్డికి వీరయ్య ధన్యవాదాలు తెలిపారు. ఇదిలాఉండగా గత బీఆర్ఎస్ సర్కార్ దివ్యాంగులకు సంక్షేమాన్ని పెద్దగా పట్టించుకోలేదని విమర్శలు చేశారు. కేంద్రానికి అనుబంధంగా కొనసాగుతున్న అలింకో సంస్థ కూడా 80 శాతం వైకల్యం ఉంటే తప్పా సహాయ ఉపకరణాలు ఇవ్వడంలేదని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా పట్టించుకోవడంలేదన్నారు.



## కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కమిటీ నియామకం.

**సికింద్రాబాద్, విశాలభారతి:**

సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కమిటీని నియమించారు.తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం చైర్మన్, నాగరి ప్రీతం, అలాగే సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రాజ్యసభ మెంబర్ అనిల్ కుమార్ యాదవ్ ల ఆదేశాల మేరకు సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎస్సి విభాగం చైర్మన్ సాయి మధుకర్ నూతన కమిటీని నియమించడం జరిగింది. కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ గా దాసరి శ్యామ్ సుందర్,వైస్ చైర్మన్ లుగా కాశపాక నరేష్, కదరి మహేష్,ఎస్సీ విభాగం సోషల్ మీడియా కోర్డినేటర్ గా మురళి,డివిజన్ ప్రెసిడెంట్ లు గా బౌద్ధ నగర్ డివిజన్ ప్రెసిడెంట్ గా జి. కిరణ్ కుమార్,సీతాఫల్మండీ డివిజన్ ప్రెసిడెంట్ గా జి.జై కుమార్,మెట్టుగూడ డివిజన్ ప్రెసిడెంట్ గా పి. రోహన్,అడ్డగుట్ట డివిజన్ ప్రెసిడెంట్ గా కే. సాయి రామ్,తార్నాక డివిజన్ ప్రెసిడెంట్ గా మురళి కృష్ణ.ఈ సందర్భంగా నూతనంగా నియమించబడ్డ నాయకులు మాట్లాడుతూ... తమకు ఈ పదివి రావడానికి సహకరించిన సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి , ఇంచార్జి ఆధం సంతోష్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసారు.అలాగే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ని నియోజకవర్గంలో బలోపేతం చేసే విధంగా కలిసి ముందుకు వెళ్తాము అని వారు తెలిపారు.



## డిఫెన్స్ కాలనీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**- పాల్గొన్న కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి**

**పెద్ద అంబర్ పేట్,విశాలభారతి:**

హయత్ నగర్ డివిజన్ లోని డిఫెన్స్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీ సంక్షేమ సంఘం ప్రమాణ స్వీకారం కార్యక్రమం లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా నూతన కాలనీ సంక్షేమ సంఘం, డిఫెన్స్ కాలనీ దేవాలయ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కాలనీలోని సమస్యలు కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలపై వివరాలను అడిగి తెలుసుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ జాయింట్ కన్వినర్ బందారి భాస్కర్ , డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీను,బీజేపీ సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, కాలనీ నూతన అధ్యక్షులు సత్తి రెడ్డి , ఆలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మణ్ , కార్యవర్గ సభ్యులు వాసు గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి , ఎన్. శ్రీనివాస్ రెడ్డి , డా " శ్రీనివాస్ రావు తోపాటు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



## బంగారు తెలంగాణ ఏర్పాటు చేయాలి

**హైదరాబాద్,విశాలభారతి:**

టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి సయ్యద్ మాజీదుల్లా హుస్సేని ఆదేశాల మేరకు తెలంగాణ నిషేధం, ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుల్ యూనిట్ ఎలక్షన్ అధికారిగా కే. ఆర్.రాజ్ కుమార్ అసోసియేట్ అధ్యక్షులు, సహా ఎలక్షన్ అధికారిగా ఏ.వీ శ్రీధర్ నాయుడు నియమితులయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన తెలంగాణ నిషేధం, ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుల్ యూనిట్ మహ్మద్ నయీముద్దీన్ , ఉపాధ్యక్షులుగా బీఎల్ సంతోష్, టీ. మల్లికార్జున రెడ్డి, పి.వీ.కమలాకర్ రావు, కార్యదర్శిగా మ్. మహేశ్వర్ రావు, సంయుక్త కార్యదర్శిగా యు.సునీత, కోశాధికారిగా ఏ.శివ చారీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి నాయక్, ప్రచార కార్యదర్శి, ఈసీ సభ్యులుగా, మహజబీన్, సునీల్ ప్రవీణ్.ప్రొసీడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నిషేధం, ఎక్సైజ్ శాఖ కానిస్టేబుల్ అండ్ హెడ్ కానిస్టేబుల్ యూనిట్ ఎన్నికైన సభ్యులు కలిసి జిల్లా కార్యవర్గం న్మానించి,సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బగా టీఎన్జీవో హైదరాబాదు జిల్లా కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్నికైన యూనిట్ సభ్యులందరినీ ప్రత్యేకంగా అభినందిస్తూ, రానున్న రోజుల్లో బంగారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ఉద్యోగులు తమ విధులను సక్రమంగా అమలు చేయాలని కోరుతూ జిల్లా కార్యవర్గం ఇచ్చిన ప్రతి పిలుపుకి హాజరు కావాలని కోరారు.



హయత్ నగర్ డివిజన్ నందు హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక డివిజన్ కళ్లెం నవజీవన్ రెడ్డి,హయత్ నగర్ గ్రామ పెద్దలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.
పెద్ద అంబర్ పేట్, విశాలభారతి:





## భూ భారతితో భూ సమస్యల పరిష్కారం

- **రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు**
- **సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**
- **క్యాసారంలో గ్రామ రెవెన్యూ సదస్సు**

**పటాన్ చెరు,విశాలభారతి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి చట్టం అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. గురువారం పటాన్ చెరు మండలం క్యాసారం గ్రామంలో నిర్వహించిన భూభారతి రెవెన్యూ అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా అంతకు ముందు గ్రామంలో మొక్కలను నాటారు. జిల్లా వ్యాప్తంగా పచ్చదనం పెంపొందించేందుకు విరివిగా మొక్కలు నాటలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... ప్రజల భూ సమస్యలు తీర్చేది భూ భారతి చట్టం అని అన్నారు. భూ భారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ఆన్ లైన్ ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూ భారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్ లైన్ లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. భూ భారతి చట్టాన్ని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని అన్నారు. భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలో పారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూ భారతి పథకం ద్వారా భూ సంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాలను రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు తహశీల్దార్ రంగారావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం...!

**- కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్**

**జహీరాబాద్ విశాల భారతి :** ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలన్నింటిని నేరవేరుస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ అన్నారు. గురువారం కోహీర్ మండలంలోని పిచేర్యాగడి పాత తాండ గ్రామ పంచాయతీలో పలు వార్డులో స్థానిక నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇంటికి ముగ్గుపోసి,ప్రొసిడింగ్లు అందజేశారు. ప్రతి ఒక్కరికి ఇంటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ పథకం లక్ష్యం అని అందుకోసం ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుంది అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి కె.శ్వేత, హౌసింగ్ ఏఈ మనస్విని,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చౌహన్ మేఘునాథ్, నాయకులు రామావత్ సోమ్లా నాయక్, విజేందర్,నర్సింగ్,శ్రీనివాస్,దశరథ్,రాహుల్, సునీల్,సురేష్, ఆర్.అనిల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకం తగ్గించండి మొక్కలు పెంచండి

**తరువాయి భాగం**

వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుని, ఈ ఏడాది పదో తరగతి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన పలువురు విద్యార్థులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి వారికి శాలువా కప్పి అభినందించారు. పర్యావరణ పరిరక్షణ ఆవశ్యకతను గురించి వారికి వివరించారు. అనంతరం విద్యార్థుల భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకుని వాటిని సాధించే వరకు పట్టు విడవకుండా నిరంతరం కృషి చేయాలని తెలియజేశారు. పర్యావరాణాన్ని కాపాడుతూ.. క్షేత్రస్థాయిలో ఎంతో మంది పుడమి తల్లికి సేవ చేస్తున్నారని, వారందరి నుంచి మనమంతా స్ఫూర్తిని పొందవలసిన అవసరం ఉందని నొక్కి చెప్పారు.ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని న్యూఢిల్లీ జంతర్ మంతర్ లోని తన అధికారిక నివాసంలో బండి సంజయ్ మొక్కలు నాటారు. తన కార్యాలయ సిబ్బందితో మొక్కలు నాటించారు. మొక్కల పెంపకం ద్వారా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు. వాతావరణ మార్పులపై పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ 'ఏక్ పేడ్ మా కే నామ్' నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాలని సూచించారు. ఇదిలా ఉండగా హుస్నాబాద్ఇందుర్తి ప్రయాణికులకు కష్టాలు తొలగనున్నట్లు బండి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ డబుల్ లేన్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తయ్యాయని, కాగా శుక్రవారం కేంద్ర మంత్రి బండి సంజయ్ దీన్ని ప్రారంభించనున్నారు. బండి కృషితో నిర్ణీత గడువులోపే(5 నెలల్లోపే) రోడ్డు నిర్మాణాన్ని అధికారులు పూర్తి చేశారు. ఇదిలా ఉండగా మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కొంపల్లి మున్సిపాలిటీ పరిధి లోని వెంకటేశ్వర కాలనీలోని పార్కులో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్క నాటారు.

## హత్యకు దారిన ప్రేమ

- **నా లవర్ కి ఎందుకు కాల్ చేస్తున్నావ్**
- **మాజీ ప్రియుడి వార్నింగ్..**
- **కలిసి మాట్లాడదాం అని పిలిచి గ్యాంగ్ తో దాడి.**
- **హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందిన 16 ఏండ్ల యువకుడు.**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న కుషాయిగూడ పోలీసులు.**



**కుషాయిగూడ, విశాలభారతి:**

హత్యకు దారి తీసిన ప్రేమ వ్యవహారం.. ఈ ఘటన కుషాయిగూడ పోలీస్ స్టేషన్ పరిధి లోని రాధిక వద్ద గురువారం సాయంత్రం జరిగింది. జవహర్ నగర్ పీఎస్ పరిధిలోని ప్రగతి నగర్ సమీపంలో 16 సంవత్సరాల అయన్ తన కుటుంబ సభ్యులతో నివాసముంటున్నాడు. గురువారం సాయంత్రం ఓ యువకుడు అయాన్ కి కాల్ చేసి నా ప్రియురాలితో ఎందుకు మాట్లాడుతున్నావని ఫోన్లో బూతులు తిట్టాడు. దానితో రాధికా థియేటర్ సమీపానికి రావాలని, అక్కడ మాట్లాడుకుందామని యువతి మాజీ ప్రియుడు పిలిచాడు. అక్కడికి చేరుకున్న యువతి మాజీ ప్రియుడు మరికొంత మంది యువకులతో కలిసి బైకులపై వచ్చాడు. అక్కడకి చేరుకున్న యువకులు అయాన్ పై తీవ్రంగా దాడి చేయడంతో అపస్మారక స్థితిలో పడిపోయాడు. అది గమనించిన స్థానికులు 108 కి కాల్ చేసి సమాచారం ఇచ్చారు. అక్కడికి చేసుకున్న అంబులెన్స్ కాప్రా లోని ప్రైవేట్ హాస్పిటల్ కి తరలించారు. అడ్మిట్ చేసుకున్న డాక్టర్లు ట్రీట్ మెంట్ చేస్తుండగా చనిపోయాడని కుషాయిగూడ పోలీసులకు సమాచారం ఇచ్చారు. హాస్పిటల్ కి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ హాస్పిటల్ కి తరలించి దర్యాప్తు చేస్తున్నారని, మృతునిపై దాడి చేసిన వారిలో ఓ యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు సమాచారం.. ఈ దాడి హత్యకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది..

## పోలీసుల కళ్లెదుటే ఆ జంటపై యువతి బంధువులు దాడి

**తరువాయి భాగం**

కేంద్రానికి చెందిన మనీష, పత్తిపాకకు చెందిన మనిరాజ్ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. కులాలు వేరు కావడంతో అమ్మాయి తల్లిదండ్రులు వారి పెళ్లిని అంగీకరించలేదు. దీంతో ఇద్దరు పారిపోయి పెళ్లి చేసుకుని బంధువుల ఇంట్లో తలదాచుకున్నారు. ప్రేమజంట ఎక్కడ ఉన్నారో తెలుసుకున్న అమ్మాయి తల్లిదండ్రులు అక్కడకు వెళ్లి దాడి చేసేందుకు ప్రయత్నించారు. దీంతో అక్కడి నుంచి తప్పించుకున్న ఆ జంట నల్లబెల్లి పోలీస్‌స్టేషన్‌కు వచ్చారు. దీంతో పోలీసులు ఇరువురు కుటుంబాలను పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చే క్రమంలో అమ్మాయి తల్లిదండ్రులు ఇద్దరినీ కూడా విచక్షణారహితంగా దాడి చేశారు. ప్రేమజంటకు ఆశ్రయం ఇచ్చిన వారిపై కూడా దాడికి పాల్పడ్డారు. ఒక్కసారికి దాడి జరగడంతో పోలీసులు కూడా ఒకింత షాక్‌కు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని కట్టడి చేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ బంధువులు ఆగకుండా మనీష్, మనిరాజ్‌ను చితగొట్టారు. ఇరువర్గాలను సముదాయించిన పోలీసులు కౌన్సిలింగ్ ఇచ్చి అక్కడి నుంచి పంపించి వేశారు. ప్రేమజంట మాత్రం పోలీసుల అదుపులోనే ఉన్నారు.

### అయ్యో వినపడటం లేదా..!

**మద్దూర్, విశాలభారతి:**

మద్దూర్ మున్సిపాలిటీ కేంద్రంలో కమ్యూనికేషన్ సమస్య తలెత్తింది.జియో నెట్వర్క్ సిగ్నల్స్ గత పది రోజుల నుండి సరిగ్గా రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సిగ్నల్ నిండుగా చూపిస్తున్న కాల్స్ కలవడం లేదు.ఒకవేళ కాల్స్ అనుకోకుండా కలిసినా, మధ్యలోనే కట్ అవ్వడం లేదా వాయిస్ సరిగ్గా వినపడకపోవడం వంటివి జరుగుతున్నాయి అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఎవరికి ఫిర్యాదు చేయాలో పాలుపోక,ఈ రోజుల్లో కమ్యూనికేషన్ లేకపోతే ఎలా అంటూ వాపోతున్నారు.అటు బి ఎస్ ఎన్ ఎల్ పరిస్థితి కూడా అంతంత మాత్రమే అంటూ పెదవి విరుస్తున్నారు.కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

- **ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడిని నియంత్రించాలి**
- **పిడి ఎస్ యు ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్**

**కరీంనగర్, విశాలభారతి:**

ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని,విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ పి డి ఎస్ యు ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా డీఈవో మొండయ్య కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కూతాటి రాణా ప్రతాప్ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి అధ్వానంగా ఉందని, బడిబాట కార్యక్రమం మొక్కుబడిగా కొనసాగుతుందని అన్నారు. తక్షణమే ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించి విద్యార్థుల సంఖ్యను పెంచే విధంగా కార్యక్రమాలను రూపొందించాలని కోరారు.ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా జిల్లా వ్యాప్తంగా పుట్టగొడుగుల్లా వెలిశాయని తమ ఇష్టానుసారం ఫీజులు దండుకుంటున్నారని వాటి పై చర్యలు తీసుకోవాలని అన్నారు.అధికారులు ఫీజుల దోపిడిని నియంత్రించి అనుమతులు లేని కార్పొరేటు, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లల తల్లిదండ్రులను అధిక ఫీజుల భారం నుండి బయటపడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా ఉపాధ్యక్షులు కాంసారపు రవితేజ, జిల్లా నాయకులు బాబు, ఎండీ అస్లాం, రాకేష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**దేవరుప్పుల, విశాలభారతి:**

మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఉపాధ్యక్షుడు గంగారపు అరుణ్ కుమార్ చెల్లి వివాహం ఆలేరులోని పంక్షన్ లో జరుగగా ఆ వివాహవేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ జనగామ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్, దేవరుప్పుల మండల అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, పాల్గొన్న మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, మాజీ ఎంపీపీ కొల్లూరు సోమన్న, బిఆర్ఎస్ నాయకులు ఎలా సుందర్, రామ్ సింగ్, చింత రవి, జోగు సోమనర్సయ్య, కోతి ప్రవీణ్, బోనగిరి యాకన్న, మేడ విద్య సాగర్, రంగయ్య,వడ్లకొండ వినయ్ గౌడ్, బానోతు రాజన్న, గుగులోతు పవన్, మహేష్ యాదవ్, సామ్రాట్, చింత మహేష్ లు తదితరులున్నారు.



## పంచముఖి వీరాంజనేయ స్వామి ఆలయ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక

**- అధ్యక్షునిగా సోమ శ్రీనివాస్**

**పటాన్ చెరు,విశాలభారతి**

పటాన్ చెరు పట్టణంలోని పంచముఖి వీరాంజనేయ స్వామి ఆలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా మనోహర్, విరుపాక్ష, చంద్రశేఖర్, సలహాదారులుగా సాయికుమార్, అధ్యక్షునిగా సోమ శ్రీనివాస్ (కంకర శీను) కార్యదర్శిగా చివర రమేష్, కోశాధికారిగా పవన్, సంయుక్త కార్యదర్శిగా శంకర్ గౌడ్, నిర్వాహక కార్యదర్శిగా వెంకటేష్ మూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శ్రీనివాస్, వరప్రసాద్ కమిటీ సభ్యులుగా కొనసాగనున్నారు. నూతన ఎన్నికైన కార్యవర్గంతో దేవాలయంలో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిశారు. నూతన ఇంతేనా కార్యవర్గాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అభినందించారు.

## జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న మహిళ

**విశాలభారతి, ఎల్కతుర్తి:**



జీవితం మీద విరక్తి చెంది మండలంలోని సూరారం గ్రామానికి చెందిన బచ్చు లక్ష్మి (48) అనే మహిళ ఆత్మహత్యకి పాల్పడింది. ఎల్కతుర్తి ఎస్ఐ అక్కెనపల్లి ప్రవీణ్ కుమార్ చెప్పిన వివరాల ప్రకారం... బచ్చు రామారావు లక్ష్మి దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు.రామారావు 5ఏండ్ల క్రితం అప్పులు చేసి ఇల్లు కట్టాడు. ఈ అప్పులు రోజు రోజుకు ఎక్కువ అయ్యాయి. దీనితో తనకున్న 4 ఎకరాలు అమ్మి అప్పులు తీర్చాడు. అయితే ఈ క్రమంలోనే రామారావు మద్యానికి బానిస అయ్యాడు.తాగుడు బంద్ చేయాలని భార్య లక్ష్మి ఎంత చెప్పిన రామారావు వినలేదు. దీనితో పిల్లలకు ఆస్తులు ఎం లేకుండా చేసాడని, తాగుడు బంద్ చేయలేదని జీవితం మీద విరక్తి చెంది ఈ నెల 4న లక్ష్మి ఇంట్లో ఉన్న డీజీల్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసింది. ఇది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం ఏంజిఏంకు తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. పెద్ద కుమారుడు రోహిత్ రావు ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.






## క్లాసికల్ డాన్స్ ప్రదర్శనలో మెరిసిన ప్రభుత్వ విద్యార్థినీలు

**కరీంనగర్,విశాలభారతి:**

జిల్లాలోని బాల భవన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ఆడిటోరియం నందు ఉచిత వేసవి శిక్షణ ముగింపు వేడుకలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పచ్చునూర్ బాలికలు పి.రిక్వత 9వ, కే లాస్య 8వ, ఎస్ మహేశ్వరీ 7వ, ఎస్ ఐశ్వర్య 9వ, జి నీహిరా 8వ, ఐశ్వర్య9వ తరగతి చదువుతున్న వీరు క్లాసికల్ డాన్స్ లో ప్రదర్శించిన ప్రదర్శనలు అతిధులను ఆకట్టుకున్నాయి. ఈ పదర్శన లో ప్రతిభ కనబరిచిన ఈ బాలికలకు ప్రశంసా పత్రాలను జిల్లా అధికారుల చే బాల భవన్ నిర్వాకులు ప్రదానం చేశారు.వీరి పదర్శన పట్ల పాఠశాల ప్ర ఉ పి రాజబాను చంద్ర ప్రకాష్, సీనియర్ ఉపాధ్యాయ నాయకులు పోరెడ్డి దామోదర్ రెడ్డి, ఉపాధ్యాయులు ఏ షీలా, కే సమ్మి రెడ్డి, వి కథ్యాయని, ఏ సురేందర్, కే రవీందర్, ఏ రామచంద్రం, అంబికా రమాదేవి, విద్యార్థినీల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



## బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ

**ఆర్మూర్,విశాలభారతి:**

నందిపేట్ మండలం సిహెచ్ కొండూరు గ్రామంలో గురువారం శ్రీ రాజ్యలక్ష్మి సమేత నరసింహస్వామి దేవాలయ తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు, కల్యాణ ఉత్సవంలో నిజామా బాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కుటుంబ సమేతంగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పండితులచే హోమం చేశారు. రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రం యమునా ముత్యం, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మచ్చర్ల సాగర్, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు వెల్మల్ రాజన్న,మాజీ సర్పంచ్ ప్రభాకర్, ఉమ్మడి మాజీ ఎంపిటిసి మనోజ్ రావు, తెలంగాణ జాగృతి నిజామా బాద్ జిల్లా అధ్యక్షులు అవంతి రావు,బినోల పిఎసిఎస్ చైర్మన్ మగ్గారి హన్మండ్లు, రామారావు,ఉమ్మెడ సంతోష్, జాగృతి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

- **భూసంబంధ అన్ని సమస్యలకు భూభారతిలో పరిష్కారం లభిస్తుంది**

**విశాలభారతి,ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండలంలో వీరనారాయణపూర్ గ్రామంలో భూసంబంధ సమస్యలున్న ప్రతి ఒక్కరు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ జగత్ సింగ్ సదస్సుకు హాజరైన ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించారు.గ్రామంలో 113 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆసమస్యలకు పరిష్కారం చూపాలనే భూభారతి తీసుకువచ్చిందని పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకుని రసీదు తీసుకున్న వెంటనే అధికారులు విచారణ జరిపి పరిష్కారం చేస్తారని అన్నారు.గతంలోలాగా ఆఫీసుల చుట్టూ తిరుగాల్సిన అవసరం లేదని అధికారులే మీవద్దకు వచ్చి విచారణ జరిపి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం హన్మకొండ ఆర్ డి ఒ , డిప్యూటీ తహసీల్దార్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు భరత్, సదానందం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

- **ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి**
- **ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేష్**

**కరీంనగర్, విశాలభారతి:**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ జిల్లా విద్యా శాఖ అధికారి (డీఈవో) మొండయ్య కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగాన్ని విస్మరించిందని రాష్ట్రంలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలకు కొమ్ము కాస్తుందని తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు చదువు అందని ద్రాక్షలా మారుతుందని కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందించాలని విద్యార్థులకు యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు పూర్తి స్థాయిలో అందివ్వాలని పాఠశాలలో సబ్జెక్టు వైస్ గా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు మరియు స్కావెంజర్ పోస్టులు, ప్రతి పాఠశాలకు గ్రంథాలయం,డిజిటల్ క్లాసులకు అవసరమయ్యే ఎక్విప్మెంట్స్, ఎన్విరాల్మెంట్ ,ఎక్విప్మెంట్స్ పెంచుకునేందుకు ప్రతి పాఠశాలకు జిల్లా వ్యాప్తంగా సరిపడ గ్రాండ్స్ విడుదల చేయాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా కొన్ని పాఠశాలలో కనీసం టాయిలెట్స్, పాఠశాలకాంపౌండ్ వాల్, కరెంటు, వాటర్ సదుపాయం కల్పించాలని అదే విధంగా ఖాళీగా ఉన్న ఎంఈవో పోస్టులను భర్తీ చేయాలని కోరారు.లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ను ముట్టడిస్తామని రమేష్ హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర్ నాయకులు కసిరెడ్డి సందీప్ రెడ్డి, మచ్చ పవణ్, సాయి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు పంపిణీ చేసేందుకు పొన్నం అనూప్ ఎవరు

- **బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్**

**విశాలభారతి,ఎల్కతుర్తి:**



ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎవరైనా పంపిణీ చేయొచ్చా అహ్ అనిబిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ అన్నారు. మంత్రి ఎందుకు ఉన్నట్టు ప్రజా సేవ చేసేందుకు టైం దొరకడం లేదా ప్రజా పాలన అంటే ప్రజల మధ్యన ఉండి ప్రజాసేవ చేయడమా లేదా కుటుంబ సభ్యులకు అధికారం కట్టబెట్టుకోవడమా అని ప్రశ్నించారు. అధికారులకు మీరిచ్చే విలువ ఏముంది అధికారులను పక్కనపెట్టి ఎవరైనా ఇళ్ల పట్టాలు పంపిణీ చేయొచ్చా అని పిట్టల మహేందర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఇకముందు ఇలాంటివి జరగకుండా ప్రోటోకాల్ పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరీ స్వామి మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగెడ మహేందర్ మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్ ఎంపిటిసిల ఫోరం మాజీ అధ్యక్షులు కడారి రాజు మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాతూరి శంకర్ మండల కార్యదర్శి జూపాక జడ్సన్ మండల సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నల్ల శ్రీరామ్



దేవరుప్పుల, విశాలభారతి: కోలుకొండ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గనుపాక నాగరాజుశిరీష ల వివాహం కోల్కొండ లోని చందన గార్డెన్ లో జరగగా ఆ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్. వారి వెంట దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



# ముఖ్యమంత్రి చెక్కుల పంపిణీ కార్యక్రమం

**నరసింహుల పేట, విశాలభారతి:** మండలం పడమటి గూడెం గ్రామంలోని ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గురువారం పంపిణీ చేశారు. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పలయ్య అధ్యక్షతన డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ కృషి మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ సూచన మేరకు మానుకోట జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సతీష్ గౌడ్ చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సతీష్‌గౌడ్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో ప్రజల వద్దకే పాలన అనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరి ఇంటి దగ్గరికి వెళ్లి పరిపాలన అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కార్యకర్తలు కూడా అందుకు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఇప్పటికే గ్రామాన్ని మరింత అభివృద్ధి మార్చడంలో శాసనసభ్యులు కీలకమైన పాత్ర వహించారని. రైతు రుణమాఫీ ఇందిరమ్మ ఇల్లు ఇతర కార్యక్రమాల అభివృద్ధిలో ప్రజా ప్రభుత్వం దూసుకెళ్తుందని వారు తెలిపారు. పడమటి గూడెం గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడంలో కీలక పాత్ర వహిస్తామని సతీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ ఎంపీటీసీ వార్డు సభ్యులు మహిపాల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, చిర్రా ఉపేందర్ గౌడ్, చిర్ర మధు గౌడ్, చిర్ర రాములు గౌడ్, జక్కి మురళి గౌడ్ ,షేక్ బషీర్, మామిడి



యాకయ్య, బత్యం యాకయ్య, జక్కుల రాజాలు, తెప్ప యాకయ్య, దాసరాజు కనకాచారి, అనిల్ కుమార్ యాదవ్, కొండ ఉప్పలయ్య, జక్కుల రాజాలు, నవీన్ రెడ్డి, సందీప్, మధు, నాగరాజు, ప్రభాకర్, యాకన్న, వెంకన్న, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



# చిల్డ్రన్ హోమ్ ఆకస్మిక తనిఖీ

**నారాయణపేట,విశాలభారతి:** పట్టణంలోని బోరంబావి వద్ద గల చిల్డ్రన్స్ హోమ్ ను సీనియర్ సివిల్ జడ్జి వింధ్య నాయక్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు.హాజరు పట్టికను పరిశీలించారు రోజు ఆహారదిన పట్టికను అడిగి వసతులను తెలుసుకున్నారు.దిన వస్తువులను ఆహార ధాన్యాల నాణ్యత మరియు త్రాగు నీరు,పరిశుభ్రత,రిజిస్టరులను,సీసీటీవీ లను పరిశీలించారు.చైల్డ్ మూవ్మెంట్ రిజిస్టర్,ఆఫీస్ ఆర్డర్స్ ప్రకారం అడ్మిషన్ తీసుకుంటున్నారా? ఆఫీసర్ ఆర్డర్ ప్రకారము తల్లిదండ్రులకి మరియు సంబంధించిన వాళ్ళకు అప్పచెపుతున్నారా?లేదా? అని రిజిస్టర్ తనిఖీ చేశారు.తల్లిదండ్రులతో పర్మిషన్ మరియు సంతకాలు తీసుకుంటున్నారా అని తగిన రిజిస్టర్లు చెక్ చేశారు. వచ్చిన సరుకులు, రైస్ క్వాంటిటీ రిజిస్టర్ లో వ్రాస్తున్నారా,డైలీ డైరీ, సంబంధిత అధికారి చేత పర్మిషన్ తీసుకోని రిజిస్ట్రార్ వ్రాయాలి అన్నారు.స్టాక్ ప్రతి రోజు ఎంట్రీ చెయ్యాలి, స్టాక్ రిజిస్టార్ ప్రకారం ఎంట్రీ ఉన్నాయా,చిల్డ్రన్స్ కీ టాబ్లెట్స్ ఎక్సపైరీ డేట్ , బెడ్ చీట్స్, రూమ్స్, బాత్రూమ్స్, వాష్రూమ్స్ ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉంచాలని ఆదేశించారు.




# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు

**నారాయణపేట, విశాలభారతి:** రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా నారాయణ పేట మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామంలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ పాలిటెక్నిక్ శాస్త్రవేత్త డా.జె డి సరిత మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో రసాయనాల వినియోగం తగ్గించుకోవాలని సూచించారు.వాటి స్థానంలో పచ్చిరొట్టె మరియు వానపముల ఎరువు, జీవన ఎరువులు వాడాలని సూచించారు. పప్పు జాతి పంటలతో పంట మార్పిడి చేయడం ద్వారా అధిక ఆదాయంతో పాటు భూసారం పెంచుకోవచ్చు అని తెలియచేసారు.రైతులు రషీదులను భద్రపరచుకోవడం ద్వారా కష్ట కాలంలో నష్ట పరిహారం పొందవచ్చు అని తెలిపారు.కార్యక్రమంలో నారాయణపేట ఏంఏవో బాల దినకర్,ఏవో,బి. రాజేష్ మరియు 50 మందికి పైగా రైతులు హాజరయ్యారు.

# రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ మృతి

**హుజూరాబాద్,విశాలభారతి :** హుజూరాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామ శివారులోని కాకతీయ కాలువ బ్రిడ్జ్ వద్ద గురువారం తెల్లవారుజామున వరంగల్‌కరీంనగర్ జాతీయ రహదారి పై రెండు లారీలు ఎదురెదురుగా ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో ఓ లారీ డ్రైవర్ కృష్ణ కిషోర్ (44) క్యాబిన్‌లో ఇరుక్కుపోయి తీవ్రంగా గాయపడ్డారు.గ్రామస్తులు సుమారు గంటన్నర పాటు శ్రమించి కిషోర్‌ను బయటకు తీశారు. అయితే, 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆయన మరణించారు.మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. గాయపడ్డ లారీ క్లీనర్ మస్తాన్‌కు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మృతి చెందిన డ్రైవర్ కృష్ణ కిషోర్ ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం జయ్యారం



వాసిగా గుర్తించారు.ఈ ప్రమాదం కారణంగా కరీంనగర్‌వరంగల్ హైవేపై రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్కును ఇతర మార్గాల నుంచి పోలీసులు మళ్లించారు.గంటపాటు ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులకు గురయ్యారు.



# ఆరోగ్యమే మహాభాగ్యం

**నారాయణపేట, విశాలభారతి:** జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ చైర్మన్,ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు ఆదేశాల మేరకు లీగల్ సర్వీసెస్ సంస్థ వింధ్య నాయక్ గురువారం నారాయణపేట పట్టణంలోని సఖి సెంటర్ లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ప్రతి1సంవత్సరం జూన్ 5 రాగానే ప్రపంచం మొత్తం పర్యావరణం గురించి మాట్లాడుకుంటుందనీ ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెబుతుంటారన్నారు. మెరుగైన జీవితం కోసం ఆరోగ్యంగా ఉండడం తప్పనిసరి అన్నారు. కాలుష్యాన్ని తగ్గించాలంటే ఏం చెయ్యాలి? సోలార్ పవర్ ఉత్పత్తి పెంచుకోవాలి.ఇళ్లలో లెడ్ లైట్ల వాడకం పెరగాలి.ప్లాస్టిక్ రీసైక్లింగ్ పక్కాగా అమలవ్వాలి.అడవుల్ని పెంచాలి.చెట్లను నరికే వాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలి.భారీ చెట్లను తొలగించాల్సి వస్తే వాటిని మరో చోట నాటాలి. వ్యవసాయంలో సంప్రదాయ వ్యవసాయ పద్ధతుల్ని జోరుగా అమలు చేయాలి అన్నారు.



# ప్రజా జేఏసీ అద్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ

**విశాలభారతి,ఎల్కతుర్తి:** ఎల్కతుర్తి మండలంలోని కేశవాపూర్ గ్రామంలో గురువారం జేఏసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన ర్యాలీ నిర్వహించారు. మహిళా సంఘాల సహకారంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి డ్రగ్స్, మత్తు పదార్థాలను వాడవద్దని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం కవ్వ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు అలవాటు పడి విలువైన జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. సెల్ ఫోన్ లో బెట్టింగ్ ఆప్ ద్వారా డబ్బులు వృధా చేసుకుంటున్నారిని అన్నారు. ఫోన్ లో లోన్ తీసికొని తిరిగి తీర్చాలేక ప్రాణాలు తీసుకుంటున్నారని అన్నారు. యువత పూలె చూపిన మార్గంలో నడవాలని జ్ఞానం వైపు అడుగులు వేసి మార్గదర్శులుగా జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో జేఏసీ కన్వీనర్ దేగల సారయ్య,అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి చెప్యాల, ప్రకాష్,అంబేద్కర్ సంఘము మాజీ జిల్లా అధ్యక్షులు సాతూరి. చంద్రమౌళి తాళ్లపల్లి ప్రభాకర్, జగదీష్,టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, భీమ్ రాజ్ ,మేకల శంకర్, ఇనుగాలా సుధాకర్, సోల్లెటి మంజుల ,పోలు హైమ, ఆరెపల్లి దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడబిడ్డకు ఆర్థికసాయం

**చౌటుప్పల్, విశాలభారతి:** మండలంలోని దేవులమ్మ నాగారం గ్రామ విశ్వకర్మ కుటుంబానికి చెందిన మౌనిక తల్లి దండ్రులు కోల్పోయిన నిరుపేద కుటుంబానికి చెందిన ఆడ బిడ్డ కాగా వారికి చౌటుప్పల్ శ్రీ విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులందరు కలిసి తమ వంతు సహాయంగా 25వేల రూపాయలు సమకూర్చి ఆ ఆర్థిక సహాయాన్ని విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యుడైన మౌనిక మేనమామ పగిడోజు శ్రీనివాసాచారికి సంఘం అధ్యక్షులు పంతంగి మదనాచారి చేతులు మీదగా అందజేయడం జరిగింది. తదనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పగిడోజు శశిభూషణ్ చారి, మండలోజు భిక్షమాచారి,పోలోజు మారయాచారి,పోలోజు నగేష్ చారి,అను మోజు మచ్చగిరి చారి, బొల్లోజు విష్ణు చారి, బొల్లోజుశ్రీకాంత్ చారి, పోలోజు వెంకటాచారి,దేవరకొండ బాలా చారి ,దేవరకొండ నరసింహ చారి, పారుపల్లి రమేష్ చారి,కాసోజు కనకాచారి,పోలోజుసురేష్‌చారి తదితరులు పాల్గొన్నారు.



# జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- 170 మందికి హైదరాబాద్‌లో శస్త్రచికిత్సలు

**హుజూరాబాద్, విశాలభారతి:** జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి ఆపరేషన్ల రెండో విడత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు.హుజూరాబాద్ మండలంలోని సింగాపూర్, తుమ్మనపల్లి, కాట్రపల్లి, కందుల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 800 మందికి పైగా కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ పరీక్షల్లో 175 మందికి కంటి చికిత్స అవసరమని గుర్తించారు. వీరిలో కంటి శుక్లాలు, చిన్నచిన్న కురుపులు,గడ్డలు ఉన్న 170 మందిని ఎంపిక చేసి, వారిని శంకర కంటి ఆసుపత్రి, హైదరాబాద్‌కు తరలించారు.జయన్న ఫౌండేషన్ వ్యవసాయక అధ్యక్షుడు గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఏర్పాట్లు జరిగాయి. ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసి రోగులను హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు.ఈ సందర్భంగా గుడిపాటి సరిత జయపాల్ రెడ్డి మాట్లాడుతూ.... జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించడమే కాకుండా, రోగులకు భోజన సదుపాయం కూడా కల్పిస్తామని తెలియజేశారు.త్వరలోనే హుజూరాబాద్ నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన ఉచిత కంటి శిబిరాలు నిర్వహించి ప్రజలకు కంటిచూపు ప్రసాదించే కార్యక్రమాన్ని చేపడతామని జయన్న ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట, విశాలభారతి:** ప్రపంచంలో కాలుష్యం రోజురోజుకు అధికం అయ్యి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతున్నదని అట్టి ముప్పు నివారణ భావితరాల శ్రేయస్సు కొరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుటకు గాను విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు,జూన్ 5 పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సూర్యాపేట పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన అమృత్ పథకం ఉమెన్ ఫర్ ట్రీ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మొక్కలునాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళ సంఘాల సభ్యులు మొక్కలు పెంచి వాటిని పరిరక్షణ చేయుట ద్వారా ఉపాధి లభిస్తున్నదన్నారు.అనంతరం పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు ప్రక్కన గల సీవరేజ్ ట్రిట్ మెంట్ ప్లాంట్ ను సందర్శించి నీటి శుద్ధి చేయు విధానాన్ని పరిశీలించి ఇంజనీర్ లకు తగు సూచనలు చేశారు. అనంతరం మానసానగర్ రోడ్ నెంబరు4 లోని పూర్తిచేసిన రోడ్డును పరిశీలించారు. జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించిన పనులను కాంట్రాక్టర్ లు నాణ్యత తో చేయాలి అని అట్టి పనుల పై సంబంధిత అధికారులు ఫీల్డ్ పై ఉండి పనులు చేయిచాలని, ఫైల్ ప్రాసెసింగ్ నియమ నిబంధనల ప్రకారం ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ అన్నారు. సూర్యాపేట పట్టణంలో డీఎం ఎఫ్ టి నిధులతో జరిగిన పనులను పరిశీలించి సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి డాక్టర్ పర్స రాంబాబు, మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్, మున్సిపల్ ఇ.ఇ యం.కిరణ్ ,డి ఇ సత్యారావు ,పబ్లిక్ హెల్త్ డి ఇ రమాదేవి, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగాండ్ల శ్రీనివాస్, ఎ.ఇనరేందర్, రాజా రెడ్డి, తిరుమలయ్య,ఎస్.ఎస్ .ఆర్ .ప్రసాద్ టీఎంసీ శ్వేత మహిళసంఘల సభ్యులు తదితరులు పాల్గొన్నారు



## ఉస్తాద్ భగత్ సింగ్ రెండు నెలల్లో ముగించాల్సిందే!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ పెండింగ్ షూటింగ్ లు పూర్తి చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే `హరిహర వీరమల్లు` పూర్తి చేసిన పీకే ఓజీ ని పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నారు. మరికొన్ని రోజుల్లోనే ఆ సినిమా షూటింగ్ పూర్తవుతుంది. అటుపై పవన్ `ఉస్తాద్ భగత్ సింగ్` ని పట్టాలెక్కించనున్నారు. ఈ సినిమా ప్రారంభమైన అనంతరం పవన్ పై కొంత పార్ట్ షూటింగ్ కూడా చేసారు. ఆ తర్వాత ఆగిపోయింది. అయితే జూన్ రెండో వారం నుంచి చిత్రీకరణ ప్రారంభిస్తామని దర్శకుడు హరీష్ శంకర్ ప్రకటించాడు. దీంతో టీమ్ అందుకు సర్వం సిద్ధం చేస్తోంది. ఇప్పటికే అసరమైన సెట్ పనులు జరుగుతున్నాయి. `ఓజీ` నుంచి రిలీవ్ అవ్వగానే ఉస్తాద్ మొదలవుతుంది. అయితే ఈ సినిమా షూటింగ్ మొత్తం రెండు నెలల్లోనే పూర్తి చేసే ప్రణాళికతో హీరీష్ శంకర్ ముందుకెళ్తున్నాడు. షూటింగ్ పేరుతో ఎక్కువ సమయం వృదాకా కుండా ఎంత వీలైత అంత వేగంగా పూర్తి చేయాలని భావిస్తున్నాడు. పవన్ కళ్యాణ్ కూడా నిర్మాతపై భారం పడకుండా తాను తీసుకోవాల్సిన వ్యక్తిగత చర్యలు తీసుకుం టున్నారు. తన కారణంగా షూటింగ్ లు డిలే అవ్వడంతో పారితోషికాల్లో కోత విధించడం..ఇంకా అవసరం అనుకుంటే తీసుకున్నది తిరిగి ఇచ్చేయడం వంటి చర్యలకు ఉపక్రమించారు. అయితే `ఉస్తాద్ భగత్ సింగ్` కి అలాంటి ఆఫర్ ఇచ్చారా? లేదా? అన్నది తెలియదు. `ఓజీ`, `వీరమల్లు `విషయంలో మాత్రం దండీగా ఇలాంటి ఆఫర్లు కనిపించాయి. ఉస్తాద్ భగత్ సంగతి చూస్తే? రెండు నెలల్లో గనుక షూటింగ్ పూర్తి చేస్తే ఇదే ఏడాది ఈ చిత్రం కూడా రిలీజ్ అవుతుంది. అదే జరిగితే పవన్ కళ్యాణ్ పేరు టాలీవుడ్ హిస్టరీలో నమోదవుతుంది. ఎందుకంటే ఇంతవరకూ ఆయన నటించిన సినిమాలేవి ఒకే ఏడాది రెండు.. మూడు రిలీజ్ అవ్వలేదు. ఇంకా చెప్పాలంటే ఏడాదికి ఒకటి రిలీజ్ చేయడమే కష్టం. అలాంటి పీకే నుంచి ఒకే ఏడాది మూడు రిలీజ్ అయితే అభిమానుల ఆనందానికి అవధులుండవ్.



## కాజల్ వెయిటింగ్ ఫర్ ఏ ఛాన్స్..?

సౌత్ స్టార్ హీరోయిన్ గా ఒక వెలుగు వెలిగిన కాజల్ అగర్వాల్ ఇప్పుడు అవకాశాలు లేక ఖాళీ అయ్యింది. పెళ్లైన భామలకు అవకాశాలు తక్కువగా వస్తాయి. ఐతే పెళ్లి తర్వాత కూడా స్టార్ హీరోయిన్స్ గా దూసుకెళ్లిన హీరోయిన్స్ చాలామంది ఉన్నారు. ముఖ్యంగా బాలీవుడ్ భామలైతే పెళ్లై పిల్లలు ఉన్నా కూడా ఎక్కడ వెనక్కి తగ్గినట్టు అనిపించరు. ఐతే వాళ్లు అక్కడ పెళ్లైనా గ్లామర్ షో విషయంలో కూడా లిమిట్స్ పెట్టుకోరు. మన దగ్గర ఆ లిమిటేషన్స్ ఉంటాయి కాబట్టే కాస్త వెనుకబడతారు.ఐతే కాజల్ విషయంలో మాత్రం తను సినిమాలు చేసేందుకు సిద్ధంగా ఉన్నా కూడా సరైన ఛాన్స్ లు రావట్లేదు. తెలుగులో అమ్మడు టాప్ హీరోయిన్ గా దాదాపు మన స్టార్స్ అందరితో చేసింది కానీ ఇక్కడ ఆఫ్టర్ మ్యారేజ్ పెద్దగా అవకాశాలు రావట్లేదు. మంచు విష్ణు తో ఒక సినిమా, బాలయ్యతో ఒక అవకాశం వచ్చినా అవేవి అమ్మడికి ప్లస్ అవ్వలేదు. సత్యభామ అంటూ ఫిమేల్ సెంట్రిక్ సినిమా కూడా చేసిన కాజల్ ఆ సినిమా వల్ల కూడా ఎలాంటి ఉపయోగం కలగలేదు. అటు కోలీవుడ్ లో కూడా అమ్మడి పరిస్థితి అలానే ఉంది. ఐతే మంచు విష్ణు కన్నప్ప సినిమాలో ఒక రోల్ ఇచ్చాడు. అటు బాలీవుడ్ రామాయణ్ లో కూడా ఒక పాత్ర చేస్తుంది. ఇలానే వచ్చిన పాత్ర చాలని అనుకుంటే మాత్రం కాజల్ ఇక హీరోయిన్ గా కాకుండా సపోర్టింగ్ రోల్స్ మాత్రమే చేయాల్సి వస్తుంది. అందుకే కాజల్ ఒక మంచి అవకాశం కోసం ఎదురుచూస్తుంది. ఆ ఛాన్స్ రావడం అంటూ జరిగితే మళ్లీ తిరిగి అమ్మడు ఫాం లోకి రావాలని అనుకుంటుంది. కాజల్ కాస్త ట్రై చేయాలే కానీ అలాంటి అవకాశం తెలుగు నుంచి వస్తుందని చెప్పొచ్చు. ఎలాగు అమ్మడికి ఇక్కడ మంచి ఫ్యాన్ బేస్ ఉంది. ఇక్కడే కాజల్ స్టార్ క్రేజ్ సొంతం చేసుకుంది. సో టాలీవుడ్ నుంచే అమ్మడికి ఒక లక్కీ ఆఫర్ రావాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఐతే ఛాన్స్ లు రావట్లేదు కదా అని సైలెంట్ అవ్వకుండా తన ప్రయత్నంగా ఫోటో షూట్స్ ఇంకా ఆడియన్స్ కి టచ్ లో ఉండే ప్రయత్నం చేస్తే బెటర్ అని చెబుతున్నారు సినీ విశ్లేషకులు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.